

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం

## కళాశాలలో ఆడిటోరియం నిర్మించాలి

అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 21 : మండల కేంద్రంలోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆడిటోరియం నిర్మించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి కళాశాల అధ్యాపకులు శుక్రవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. కళాశాలలో 6 వందల మంది విద్యార్థులకు ఒకేసారి సమావేశాలు, అవగాహన సదస్సులు , శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఇబ్బంది ఉందని తెలిపారు. అదే విధంగా కళాశాలలో ఉన్న 3 బోర్లు ఎండిపోయి నీళ్లులేక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. నిధులు మంజూరు చేసి ఆడిటోరియం నిర్మించి నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. వెంటనే స్థానిక అధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి నీటి వసతి కల్పించాలని, లేదంటే మిషన్ భగీరథ కనెక్షన్ ఇప్పించాలని ఆదేశించారు. ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారని వారు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగముని నాయక్, ఆటోమొబైల్ విభాగం హెచ్‌వోడీ శశిభూషణ్, సీసీపీ హెచ్‌వోడీ శ్రీనివాస్, వర్క్‌షాప్ ఇన్‌చార్జి దేవేందర్ ఉన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 21: పెద్దఅంబర్‌పేటలోని 8వ వార్డుకు చెందిన కొమ్ము జంగమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.34 వేల చెక్కును శుక్రవారం లబ్ధిదారులకు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జయశ్రీ అందజేశారు. 4వ వార్డుకు చెందిన పార్శం రంగారెడ్డికి మంజూరైన రూ.45 వేల చెక్కును మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విజయేందర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.

## పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి



పశువులకు సంబంధించిన మందులను రైతులకు అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

షాబాద్, ఫిబ్రవరి 21: గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారిస్తే మంచి లాభాలు సాధించవచ్చని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి రైతులకు మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు వైద్యపరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, వైద్య సిబ్బంది కృష్ణయ్య, శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.


## సకాలంలో పన్నులను చెల్లించాలి



మున్సిపాలిటీ అధికారులకు చెక్కును అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 21: ప్రజలు సకాలంలో పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. శుక్రవారం తుర్కయాంజాల్ రైతుసేవా సహకార సంఘం ప్రధాన శాఖకు చెందిన ఆస్తిపన్ను రూ. 8,66,604 చెక్కును సంఘం చైర్మన్, డీసీసీబీ చైర్మన్ సత్తయ్య మున్సిపాలిటీ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సకాలంలో పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రైతుసేవా సహకార సంఘం కార్యదర్శి రాందాస్, మున్సిపాలిటీ ఆర్‌వో శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి



మంచాలలో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మంచాల, ఫిబ్రవరి 21: మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ అన్నారు. శుక్రవారం మంచాల ఎంఈవో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించి అనంతరం వివిద సమస్యలతో కూటిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు నెలల తరబడి బిల్లులు, వేతనాలు సకాలంలో చెల్లించక పోవడంతో కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు వంటలు చేసిపెడుతున్నారని పేర్కొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ తరగతుల సందర్భంగా స్నాక్స్ పెట్టాలని కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. వెంటనే పెండింగ్ బిల్లులు, వేతనాలు ఇవ్వకుంటే ఈనెల 24న కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చినవారిలో మధ్యాహ్న భోజన కార్మికులు సరిత, అలివేలు, భారతమ్మ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ రైతులను విస్మరిస్తోంది

బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు అంజయ్య

కడ్తాల్, ఫిబ్రవరి 21: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా మోసం చేస్తున్నదని... రైతు భరోసా, రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు కంబాలపల్లి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ నెల 18న ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన రైతు దీక్షలో పాల్గొన్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై, కాంగ్రెస్ నాయకులు స్థాయికి మించి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ నాయకులకు రైతుల పట్ల చిత్తశుద్ధిలేదని ఆరోపించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపట్టారని తెలిపారు. అదే విధంగా సకాలంలో పాల బిల్లులు రాకపోవడంతో పాడి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పశువులకు మేత, దాణా, ఇంటి ఖర్చుల కోసం పాడి రైతులు అప్పులు చేయాల్సిన పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని ధ్వజమెత్తారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇస్తామన్న రూ.4 వేలు, రూ.6 వేలు పింఛన్ ఎక్కడా అని ప్రశ్నించారు. వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన విభాగం కడ్తాల్ గ్రామాధ్యక్షుడు కృష్ణ, నాయకులు అంజయ్య, సీహెచ్.మహేశ్, హెచ్‌ఆర్.మహేశ్, రవి, గోపాల్, ఆమ్జద్, ప్రశాంత్, శేఖర్, రాజు, ప్రేమ్‌కుమార్, సురేశ్, రాజు, మోబీన్, కిషన్‌నాయక్, సక్రునాయక్, శ్రీను, శ్రీకాంత్, నవీన్, బాలరాజు, శివ, జంగయ్య, సాయి, శ్రీశైలం పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

### కాంగ్రెస్ పార్టీ హామీలను విస్మరించింది

మాడ్గుల : ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాడ్గుల మండల మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్‌ఎస్ నాయకులు కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి బీఆర్‌ఎస్ పార్టీపై నిందలు వేయడం సరికాదన్నారు. మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి వారికి ఇంత వరకూ ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. కల్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వలేదని, రూ. 2 లక్షల రుణమాఫీ 60శాతం మంది రైతులకు చేయలేదని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేటీఆర్‌పై లేనిపోని ఆరోపనాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. కార్యక్రమంలోని బీఆర్‌ఎస్ నాయకులు రాజుగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



అనాజ్‌పూర్ పంచాయతీ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు, సీపీఎం నాయకులు

## పట్టా పాసు పుస్తకాలు ఇప్పించండి

ఎమ్మెల్యే రంగారెడ్డికి పసుమాముల వాసుల వినతి

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 21: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని పసుమాముల గ్రామంలోని సర్వేనంబర్ 422లో ఐదు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న తమకు పట్టా పాసు పుస్తకాలు ఇప్పించాలని రైతులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పసుమాముల మాజీ సర్పంచ్ కొత్తపల్లి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి విన్నవించారు. పట్టా పాసు పుస్తకాలు ఇప్పించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రంగారెడ్డి హామీ ఇచ్చినట్టు రైతులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింగ్‌రావు, రైతులు యాదయ్య, స్వామి, సత్తయ్య, శ్రీనివాస్, జంగయ్య, ధన్‌రాజ్ ఉన్నారు.

**పంచాయతీ ఎదుట నిరసన**

అబ్దుల్లాపూర్‌మెట్ : మండలంలోని అనాజ్‌పూర్ గ్రామ సర్వేనం 281లో రైతులకు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ గ్రామపంచాయతీ ఎదుట రైతులు, సీపీఎం నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సీపీఎం అధ్యక్షుడు పగడాల యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సర్వేనం 275, 276, 278, 281లలో ఉన్న 125 ఎకరాలు గ్రామానికి చెందిన 125 మందికి ఒక్కొక్కరికీ ఎకరా చొప్పున 125 ఎకరాలు 1991లో పట్టాలు ఇచ్చిందన్నారు. రైతులందరి పేర్లు ఆన్‌లైన్‌లో ఎక్కించి పాస్‌బుక్కులు ఇవ్వాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు స్పందించకపోతే పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు సామెల్, జిల్లా కమిటీ సభ్యులు సీహెచ్ జంగయ్య, వెంకటేశ్, రాములు, సీపీఎం మండల అధ్యక్షుడు నర్సింహ, మండల కమిటీ సభ్యుడు శివకుమార్, ఆటం, ముత్యాలు, బాల్‌రాజ్ గౌడ్, రైతులు భిక్షపతి, మహేందర్, మహేశ్, రవి, కృష్ణ, శ్రీనివాస్, రాములు, మహేశ్, జంగయ్య, యాదయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కొందుర్గు, ఫిబ్రవరి 21: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి అన్నారు. కొందుర్గు మండలంలో నిర్వహించిన కబడ్డీ టోర్నీ ముగింపు వేడుకల్లో ఎమ్మెల్సీ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. అనంతరం ప్రథమ స్థానంలో నిలిచిన పండుగ సాయన్న జట్టుతో పాటు ద్వితీయ స్థానంలో నిలిచిన జ్యోతిక్లబ్ జట్టుకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, నాయకులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో తనిఖీ




కస్తూర్బా గాంధీ పాఠశాలలో తనిఖీ చేస్తున్న ఎంపీడీవో పద్మావతి, ఎంఈవో సర్దార్‌నాయక్

మాడ్గుల, ఫిబ్రవరి21: మాడ్గుల కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో పద్మావతి, ఎంఈవో సర్దార్ నాయక్‌లు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇచ్చే నిత్యావసర సరుకులను పరిశీలించారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికారాన్ని అందించాలన్నారు. విద్యలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఉపాధ్యాయ బృందానికి సూచించారు. కార్యక్రమంలోని ఉపాధ్యాయులు రేఖ, సుదర్శన్, పర్వతాలు, తదితులు ఉన్నారు.

## పంట నమోదు తప్పనిసరి చేయించుకోవాలి

యాచారం, ఫిబ్రవరి21: యాసంగి 2025-26లో రైతులు వేసిన పంటలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యాసంగిలో సాగు చేసిన పంటల వివరాలను మార్చి 15లోపు వ్యవసాయ విస్తరణ అధికారులతో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. యాచారం క్లస్టర్ సంతోష్‌కుమార్, గున్‌గల్ క్లస్టర్ రాధమ్మ, మేడిపల్లి క్లస్టర్ రమేశ్, మాల్ క్లస్టర్ వసంతలతో తమ పంటలను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. పంటల నమోదు ప్రక్రియ కోసం తమ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలి



పిండి గిర్నీని ప్రారంభిస్తున్న బ్యాంక్ మేనేజర్

కొందుర్గు, ఫిబ్రవరి 21: మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్ అన్నారు. చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడకు చెందిన రాధకు ప్రధానమంత్రి ఫుడ్ ప్రాసెస్ మైక్రో ఎంటర్‌ప్రైస్ పథకం కింద మంజూరైన రూ.2లక్షల విలువైన కారం, పిండి గిర్నీలను మేనేజర్ రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని వ్యాపారం రంగంలో రాణించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 100శాతం రుణాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నర్సింహ, సీసీలు దేవయ్య, రమేశ్, వీవో సంఘం అధ్యక్షురాలు భారతి, వీవోఏ సుష్మ, యాదయ్య, గ్రామస్తులు ప్రతాప్‌రెడ్డి, వెంకట్, నర్సింహారెడ్డి, బందయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు కేశంపేట విద్యార్థులు



స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న జీహెచ్‌ఎం విద్యావతి

కేశంపేట, ఫిబ్రవరి 21: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహిస్తూ భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ స్కీంకు కేశంపేట విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం విద్యావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిత్య, సరియు, చందనలను శుక్రవారం ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. ప్రతియేటా ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు నవంబర్ మాసంలో రాత పరీక్ష ఉంటుందని, పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి 9వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ప్రతియేటా రూ.12వేలు విద్యార్థుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. ఒక్కసారి రాత పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులు నాలుగేళ్లపాటు రిన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుందని, తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు కేంద్ర స్కాలర్‌షిప్‌కు ఎంపికవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన భోజనం అందివ్వాలి

పాఠశాలలు, వసతి గృహాల్లో అధికారుల తనిఖీలు
మౌలిక వసతులపై ఆరా
శుభ్రతను పాటించాలని సూచన



కేశంపేట కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆజంఅలీ

యాచారం, ఫిబ్రవరి21: విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని గురుకుల బాలుర వసతి గృహాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంతో పాటు బియ్యం, కూరగాయలు, తాగునీరు, మంచినీటి వసతిని, పరిసరాల శుభ్రతను పరిశీలించారు. అదే విధంగా సమస్యలపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసీరకమైన భోజనం వడ్డిస్తే నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. శుద్ధి చేసిన తాగునీరు అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

**నోముల ప్రాథమిక పాఠశాలలో..**

మంచాల : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని మంచాల ఎంపీడీవో బాలశంకర్ మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. శుక్రవారం మంచాల మండలం నోముల ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని కార్మికులకు సూచించారు. అనంతరం పాఠశాలలో ఉన్న బియ్యంతో పాటు ఇతర సరుకులను ఆయన పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న నర్సరీలోని మొక్కలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**కస్తూర్బా గాంధీ పాఠశాలలో..**



కడ్తాల్ : కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో సత్యనారాయణ

కడ్తాల్ : విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, రికార్డులు, స్టోర్‌రూం, వంట గదిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా బోధన చేయాలన్నారు. అంతకుముందు విద్యార్థినులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

**మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి**

కేశంపేట : పాఠశాలల్లో ప్రభుత్వ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని కేశంపేట తహసీల్దార్ మీర్ ఆజంఅలీ అన్నారు. కేశంపేట మండలం పాటిగడ్డ సమీపంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం తహసీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అమలు చేస్తున్న భోజన మెనూను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారనే విషయాన్ని తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. వందశాతం విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ గౌసియాబేగం, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండ్లసమస్యను వెంటనే పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు



ఎమ్మెల్యే రంగారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య తదితరులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 : రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇచ్చిన ఇండ్లస్థలాల సమస్యను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి రామోజీ ఫిలింసిటీ ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ..2007లో కాంగ్రెస్ ప్రభుత్వం రామోజీ ఫిలింసిటీలోని నాగన్‌పల్లి సర్వేనెంబర్ 189, 203లో పేదలకు కేటాయించిన ఇంటిస్థలాల సమస్యను రెవెన్యూ అధికారులు, రామోజీ యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించాలని, పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు వెంటనే ఇంటిస్థలం చూపించి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్పందించిన ఎమ్మెల్యే రంగారెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఎం నాయకులు సామెల్, బుగ్గరాములు, జంగయ్య, జగన్, వెంకటేశ్, నర్సింహ, కరుణకార్, యాదయ్య, అశోక్ పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రానికి అరగంట ముందే రావాలి

కొందుర్గు, ఫిబ్రవరి 21: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 5వ తరగతిలో ప్రవేశాలకోసం ఈ నెల 23న నిర్వహిస్తున్న రాత పరీక్షకు విద్యార్థులు అరగంట ముందు చేరుకోవాలని ప్రిన్సిపాల్ కుర్షిద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా బాలుర గురుకుల పాఠశాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌లో 5వ తరగతి ప్రవేశాల కోసం రాత పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు హాల్ టిక్కెట్, ఆధార్‌కార్డుతోపాటు పెన్ను, పెన్సిల్, రబ్బర్, ఎగ్జామ్ ప్యాడ్‌ను వెంట తీసుకొని రావాలన్నారు. ఈ నెల 23న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష ఉంటుందని, మరిన్ని వివరాలకు 7995010622ను సంప్రదించాలని కోరారు.

## వృక్షార్చనలో భాగస్వాములు కావాలి



షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 21: గ్రీన్ ఇండియా చాలెంజ్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్‌గా ఎన్నికైన రాజశేఖర్‌ను ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. తనను కో-ఆర్డినేటర్‌గా నియమించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్, గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్, మాజీ ఎంపీ సంతోష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో చేపట్టే వృక్షార్చన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజ్, కృష్ణ, రాము, మహేశ్, మెహబూబ్‌అలీ, రమేశ్, భరత్, నరేశ్, రహమత్, రవి పాల్గొన్నారు.

### రేషన్ దుకాణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు

ఆమనగల్లు , ఫిబ్రవరి 21: ఆమనగల్లు పట్టణంలోని 1వ నంబర్ రేషన్ దుకాణంలో శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదు రావడంతో మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులు రేషన్ దుకాణం వద్దకు చేరుకునే సమయంలో రేషన్ డీలర్ అందుబాటులో లేకపోవడంతో అధికారులు రేషన్ దుకాణాన్ని సీజ్ చేశారు. శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు భానుకిరణ్, రవీందర్‌నాయక్ రేషన్ దుకాణాన్ని తెరిపించి తనిఖీ చేశారు. నిల్వ ఉంచిన బియ్యం, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి పంచనామా నిర్వహించారు. రిజిస్టర్ ప్రకారం కేవలం 1 క్వింటాల్ బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు డీటీ భాను తెలిపారు. తనిఖీల్లో ఆర్‌ఐ సంపత్‌కుమార్ ఉన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ

## పోలీసుల ముమ్మర తనిఖీలు

నిషేధిత వస్తువులు పట్టివేత.. కేసు

కొత్తూరు, ఫిబ్రవరి 21: ఐసోలేటెడ్ ఏరియాల్లో తనిఖీల్లో భాగంగా శంషాబాద్ ఏసీపీ కె.శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించామని కొత్తూరు సీఐ నరసింహారావు తెలిపారు. మండల పరిధిలోని జేపీ దర్గా, ఇన్ముల్‌నర్వలోని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. అక్రమంగా మద్యం, గుట్కాలు విక్రయిస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. నిషేధిత వస్తువులు విక్రయిస్తున్న వారిని పట్టుకొని కేసులు నమోదు చేశామని తెలిపారు. తనిఖీల్లో నందిగామ సీఐ ప్రసాద్, ఎస్‌ఓటీ పోలీసులు, శంషాబాద్ షీ టీమ్స్, కొత్తూరు సీఐలు శ్రీనివాస్, మురళీగౌడ్ పాల్గొన్నారు.